


www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 111 — రంగారెడ్డి — శుక్రవారం18 సెప్టెంబర్ 2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వేల:4/రూ

## సంస్కరణలను తీసుకువచ్చే దిశగా చర్యలు

- దేశ పన్ను వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాం
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్



ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ పన్ను వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు సంస్కరణలను తీసుకువచ్చే దిశగా చర్యలు తీసుకుని రావాల్సిన అవసరం ఉందని అన్నారు. పన్ను నిబంధనలలో మార్పుల కోసం వ్యక్తిగత ప్రయోజనాల ఆధారంగా కాకుండా వ్యవస్థకు ఉపయోగపడే రీతిలో విశ్లేషణాత్మక ప్రతిపాదనలతో ముందుకు రావాలని సూచించారు. బెంగళూరులో ఇంటర్నే షనల్ ట్యాక్స్ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ ఫౌండేష న్ 8వ అంతర్జాతీయ సదస్సులో ఆమె పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ప్రసంగించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న కొన్ని నిబంధనల వల్ల కొందరు పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనం కలుగుతోందని అన్నారు. అయినప్పటికీ.. ఈ నిబంధనలు పన్ను వ్యవస్థ సమర్థతను దెబ్బతీసేలా ఉంటే వాటిని తొలగించాలనే గళాన్ని వినిపించే వాళ్లు మిగతా2లో...

# 22ఏ భూములకు త్వరలో పరిష్కారం

- యూఎల్‌సీ భూములపై త్వరలో కొత్త విధానం
- 22ఏ సమస్యల్లో 12 అంశాలను గుర్తించాం
- పెండింగ్ రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరిస్తాం
- పొరపాటున 22ఏలో చేరిన భూములు తొలగిస్తాం
- క్రమబద్ధీకరించిన, వేలం భూములకు విముక్తి
- ధరణి పేరిట గత ప్రభుత్వంలో దోపిడీ జరిగింది
- రూ.లక్షల కోట్ల ఆస్తి కొందరి చేతుల్లోకి మారింది
- బీఆర్ఎస్ భూములను ఇష్టారాజ్యంగా బదిలీ
- కేసీఆర్ ఫాంహౌస్ భూములపై విచారణ చేస్తాం
- ఫామ్‌హౌస్‌లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి
- ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచుతాం
- ఫాంహౌస్ భూములపై 30 రోజుల్లో నివేదిక
- శాసనసభలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన



సమస్యల పరిష్కారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. 22ఏ సమస్యల్లో 12 రకాల అంశాలను గుర్తించామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తెలిపారు. యూఎల్‌సీ భూముల విషయంలో త్వరలో కొత్త విధానం తీసుకొస్తామని చెప్పారు. అధీకృత లేఅవుట్లలో పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరిస్తామని సీఎం ప్రకటించారు. హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతులు ఉన్న లేఅవుట్ల రిజిస్ట్రేషన్లు కూడా చేస్తామన్నారు. ఇకపై 22ఏ జాబితాలో భూమిని చేర్చడం, తొలగించడం కోసం స్పష్టమైన నిబంధనలు తీసుకొస్తామని రేవంత్‌రెడ్డి చెప్పారు. పొరపాటున వ్యక్తిగత భూములు 22ఏ జాబితాలో చేరితే కలెక్టర్లు, ఆర్డీవోలు వాటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం క్రమబద్ధీకరించిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. జీవో 166, జీవో 59, జీవో 58 కింద క్రమబద్ధీకరించిన భూములకు కూడా ఇది వర్తిస్తుందన్నారు. వేలంలో కొనుగోలు మిగతా2లో...

## ఓటుకు నోటు కేసులో దర్యాప్తు వేగవంతం

రేవంత్ రెడ్డి, సండ్ర పిటిషన్లపై సుప్రీంలో విచారణ




2లో

## 22ఏలో నాలుగు లక్షల ఎకరాలే పట్టా భూములు

- అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు అనుమతి తప్పే
- హరీశ్‌రావు మామ భూములకు ఎలా జరిగింది?
- అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది హరీష్?
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఫైర్



: మాజీ మంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని, అలాంటప్పుడు హరీశ్‌రావు మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని ప్రశ్నించారు. "అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది?" అని హరీశ్‌రావును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లాబీలో మిగతా2లో...

## ఉద్యాన పంటల విస్తరణకు ప్రభుత్వం పెద్దపీట

- ఈ ఏడాది అదనంగా 2 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగు లక్ష్యం
- ఉద్యాన రంగ అభివృద్ధికి రూ.1,000 కోట్లతో కార్యాచరణ
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



2లో



## యూపీఐ లావాదేవీలు కస్టమర్లకు ఉచితమే..

- కొత్త ఎండీఆర్ విధానంపై ఫోన్‌పే సీఈఓ క్లారిటీ

: యూపీఐ వినియోగదారులకు ఎలాంటి ఛార్జీలు ఉండవని ఫోన్‌పే సీఈఓ సమీర్ నిగమ్ స్పష్టం చేశారు. యూపీఐ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను ఆర్థికంగా నిలకడగా కొనసాగించేందుకు కొత్త మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) మిగతా2లో...



## పీఎఫ్ వేతన గరిష్ఠ పరిమితి 25,000

- కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం
- 51 లక్షల మంది లబ్ది పొందే చాన్స్

పనిచేస్తున్న కోట్లాది మంది వేతన జీవులకు కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన వార్త అందించింది. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ పరిధిలోకి వచ్చే సేవకుల వేతన పరిమితిని భారీగా పెంచుతూ కేంద్ర కేబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. మిగతా2లో...

## ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే...

- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి అసత్య ఆరోపణలు
- తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత విమర్శ



2లో

## అసెంబ్లీ సాక్షిగా రేవంత్ అబద్ధాలు

- సీఎం కుటుంబానికి 308 ఎకరాల భూమి
- కాంగ్రెస్ అక్రమాలు బయటపెడతామనే మాపై సస్పెన్షన్
- భూభారతి, 22ఏపై సుప్రీం సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి : మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్



అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పారని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి కుటుంబానికి 308 ఎకరాలు భూమి ఉందన్నారు. వెల్దండ మండలం కొత్త గ్రామంలోనే 175 ఎకరాలు, వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో 79 ఎకరాలు, ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఇతర భూమి 54 మిగతా2లో...

# రైతు, క్రీడలకు ఎమ్మెల్యే పెద్దపీట

## - కశిరెడ్డి నారాయణరెడ్డి




**కల్వకుర్తి సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:-** పలు కార్యక్రమాల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవం, రైతులకు స్ప్రింక్లర్ల పంపిణీ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవం, విశ్వ కర్మ జయంతి వేడుకలు, సారీ ఫంక్షన్ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు...కడ్తాల్గ్రానూ హైస్కూల్లో మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాల యంలో 25 మంది రైతులకు స్ప్రింక్లర్లను పంపిణీ చేశారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, నీటి వినియోగాన్ని తగ్గించి రైతులకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరం ఆమనగల్ మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవంలో పాల్గొని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజ లకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.విశ్వకర్మ/విశ్వబ్రాహ్మణ జయంతి సందర్భంగా సాయి బాబా ఆలయం సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, విశ్వకర్మ సవ రాజ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజ అభివృద్ధికి, వృత్తి నైపుణ్యాల ప్రోత్సాహానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.వెలిజాల--వెంకటాపూర్ సమీపంలోని ఫంక్షన్ హాల్లో జరిగిన సారీ ఫంక్షన్లో పాల్గొని నిర్వాహకులు, కుటుంబ సభ్యులను అభినందించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు, విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తాజ్ పూర్ గ్రామం లో తెలంగాణా విమోచన దినోత్సవం' ను పురస్కరించుకొని ప్రజా పాలన వేడుకలు

**-గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించిన- సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్**

**- స్వచ్ఛభారత్ 'స్వచ్ఛతా హి సేవా'2026 కార్యక్రమాన్ని ప్రారంభించిన- సర్పంచ్**

**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి**భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు కొనసాగనున్నఈ కార్యక్రమంలో ప్రధాన అంశాలు.. స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నిషేధం, నాలుగు రకాల చెత్త విభజన చేసి ఇవ్వడం వంటి తదితర విషయాల పై అవగాహన కల్పించడం.తాజ్ పూర్ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చడమే లక్ష్యంగా ఆర్ ఎస్ కె ఫౌండేషన్ ద్వారా ఈ రోజు దాదాపు 2000 క్లాత్ జ్యూట్ చేతి సంచుల పంపిణీ చేసిన సర్పంచ్గ్రామంలో వివాహాది శుభాకార్యాలకు ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు వినియోగించకుండా వారి స్వంత ఖర్చులతో నాణ్యమైన స్టీల్ ప్లేట్లు, గ్లాసులు కొనుగోలు చేసి సమభావన సంఘాల కార్యవర్గానికి అందచేసి వాటి నిర్వహణ బాధ్యతలు చూసుకోవాలని సూచించిన గ్రామ సర్పంచ్ అనంతరంగ్రామ అంగన్వాడీ కేంద్రం వద్ద 'పోషకాహారం వారోత్సవాలు' కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్

**సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు.!!**

తెలంగాణా విమోచన దినోత్సవం, ప్రజాపాలన వేడుకల్లో భాగంగా తాజ్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష -శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు..కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... 1947 లో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా మన హైదరాబాద్, తెలంగాణా నిజాం నిరంకుశత్వం, రజాకార్ల అరాచక పాలనలో మగ్గిపోతున్న సమయం లో అప్పటి ఉప ప్రధాని ఉక్కుమనిషి 'సర్దార్ వల్లభాయ్ పటేల్' పోలీస్ బలగాలతో దాడి చేయడం తో 1948 సెప్టెంబర్ 17న నిజాం, రజాకార్లు లొంగిపోవడంతో , మన హైదరాబాద్, తెలంగాణా కు విముక్తి లభించి ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం రావడం తో ప్రజా పాలన వచ్చిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేసారు...అదే విధంగా మహిళలు, పాఠశాల విద్యార్థులు, యువత ను ఉద్దేశించి మాట్లాడుతూ..గ్రామంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా హి సేవా 2026 కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కొనసాగుతుందని అందులో ప్రధానంగా మీ పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను గ్రామపంచాయతీ చెత్త సేకరణ వాహనం లో నాలుగు రకాలుగా "తడి చెత్త" పొడి చెత్త" శానిటరీ చెత్త" ప్రత్యేక హానికర చెత్త గా విభజించి ఇవ్వాలని, భూగర్భ జలాలమట్టం పెరగడానికి ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, నీరు వృధా కాకుండ ప్రతిఒక్కరు బాధ్యత వహించాలని,

**ప్లాస్టిక్ రహిత ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం.! ఆర్ ఎస్ కె ఫౌండేషన్**




తాజ్ పూర్ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యం తో మా స్వంత ఖర్చులతో దాదాపు 2000 క్లాత్ జ్యూట్ చేతి సంచులు ప్రతి ఇంటికి రెండు చొప్పున ఇస్తున్నామని నిత్యావసర వినియోగం లో భాగంగా ప్లాస్టిక్ కవర్ లు వాడకుండా వాటిని వినియోగించాలని, అదే విధంగా మీ మీ ఇళ్లల్లో జరిగే వివాహాది శుభాకార్యాల్లో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు వాడకుండా ఉండాలన్న ఉద్దేశం తో మా ఆర్ ఎస్ కె ఫౌండేషన్ ద్వారా సమభావన సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ ప్లేట్లు, గ్లాసులు తీసుకుని వినియోగించుకోవాలని సూచించారు..అదేవిదంగా సూచించిన విధంగా పాటించిన వారిని గుర్తించి గ్రామపంచాయతీ తరుపున గుర్తింపు బహుమతి అందజేస్తామని, మరియు ప్లాస్టిక్ వాడి ఎక్కడ పడితే అక్కడ పడవేసినచో సీసీ కెమెరా ల ద్వారా గుర్తించి 500/-నుండి 5000/-రూపాయల వరకు జరిమానా విధిస్తామని సూచించారు.. తదుపరి గౌరవ సర్పంచ్ పోషకాహారం వారోత్సవాలు కార్యక్రమం లో భాగంగా గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పోషకాహారానికి సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది..మీ ఆరోగ్య పరిరక్షణ కోసం అంగన్వాడీ కేంద్రం వద్ద కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి సహజ పద్దతిలో పండే కూరగాయలు మన డంపింగ్ యార్డులో తయారు చేసిన సేంద్రియ ఎరువుతో పండించి ఉపయోగిస్తున్నామని, మన డంపింగ్ యార్డులో తయారు చేసిన సేంద్రియ ఎరువు ప్రతి ఒక్కరూ కొనుగోలు చేసి ఉపయోగించుకోవాలనివివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నాము అని దీని ద్వారా రసాయన ఎరువుల నిషేధం తో పాటు గ్రామపంచాయతీ కి అదనపు ఆదాయం సమాకూరుతుందని తెలియజేసారు...ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త ఆర్ ఎస్ కె ఫౌండేషన్ చైర్మన్ డా, ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి బాలరాజు, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బృందం,అంగన్వాడీ టీచర్, ఆశ కార్యకర్త, వివో ఫీల్డ్ అసిస్టెంట్, కారోబార్, గ్రామ పెద్దలు,సమభావన సంఘాల మహిళలు, విద్యార్థులు, యువజన సంఘాలు,సిబ్బంది,గ్రామ ప్రజలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తదితరులు పాల్గొన్నారు

# హమారా ప్రసాద్ ను వెంటనే అరెస్ట్ చేయాలి

## - అంబేద్కర్ సంగం అధ్యక్షులు ఊదరి వెంకటేష్

**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 17**చౌటుప్పల్ మునిసిపాలిటీ తంగడపల్లి లో హమారా ప్రసాద్ వాక్యాలను తీవ్రంగా కండించారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్పై అభ్యంతరకరంగా ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ హమారా ప్రసాద్పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తంగడపల్లి మహనీయుల ప్రాంగణం వద్ద బహుజన నాయకుల ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. సోషల్ మీడియా వేదికగా అంబేద్కర్పై 'కల్పిత నాయకుడు' పేరుతో పుస్తకం రాస్తున్నట్లు, ఈ నెల 18న విడుదల చేయనున్నట్లు హమారా ప్రసాద్ ప్రచారం చేసుకుంటున్నారని నాయకులు తెలిపారు. అంబేద్కర్ను అవమానించేలా ఉన్న ప్రచారాన్ని అడ్డుకోవాలని, ఈ వ్యవహారంపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,అరెస్ట్ చేయాలని,హమారా ప్రసాద్ ఫోటో కు చెప్పుల దండలు వేసి నిరసన వ్యక్తం చేసారు ఈ యొక్క కార్యక్రమంలో నాలుగవ వార్డు కౌన్సిలర్ ఉదరి యాదయ్య, 15 వ కౌన్సిలర్ గడ్డం ఇందిరా రాజరత్నం,మాజీ ఎంపిటిసి గ్యార కృష్ణయ్య , ఇప్ప వెంకటేష్, ఊదారి బాబురావు, ఉదరి గణేష్ ఉబ్బు ఉపేందర్,ఊదరి సుభాష్,ఊదరి ప్రకాష్ , ఊదరి పెద్ద నరసింహ,ఊదరి వెంకటయ్య, ఇప్ప రాములు,దాసరి చంద్రయ్య ,ఊదరి చంద్రయ్య, ఉబ్బు యాదయ్య,దాసరి కృష్ణ,ఉబ్బు దర్శన్ ,దాసరి నరేందర్ ,గ్యార రామకృష్ణ ,పూదారి శంకర్ ,ఉబ్బు నరేష్ ,సుక్క సురేష్ తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా అమర ప్రసాద్ గాడిని తక్షణమే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు



# కుర్మిద్ద గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

## - స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం.. తల్లోజు ఆచారి



**కల్వకుర్తి సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:-** గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ను గ్రామ సర్పంచ్ పులగూర్ల కృష్ణారెడ్డి నేతృత్వంలో జాతీయ బీసీ కమి షన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి చేతుల మీదగా ప్రారంభించారు.ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ.. ప్రజలకు స్వచ్ఛమైన, శుద్ధమైన తాగునీరు అందించడం ఎంతో ముఖ్యమన్నారు. కలుషిత నీటితో అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినం దనీయమన్నారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూ చించారు.గ్రామ అభివృద్ధికి ప్రజలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప నిచేయాలని కోరారు. అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్ల గూర్ల కృష్ణారెడ్డి, గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, యువకులు, మహిళలు తద్దితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్తో పేదలకు భరోసా

## - ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:-** తలకొండపల్లి మండలం ఇస్రాయిపల్లి గ్రామానికి చెందిన రాసులపల్లి స్వప్నకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ" 25,000 చెక్కును తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గురువారం కల్వకుర్తిలో కుటుంబ సభ్యుడు ముత్యాల నరేష్ అందజేశారు.ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఆపదలో ఉన్న కుటుంబాలకు ఎంతో భరోసా కల్పిస్తుందన్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, కౌన్సిలర్ రామ్ నాయక్, మాజీ కౌన్సిలర్లు బోజిరెడ్డి, సురేష్, నాయకులు మాధవ రెడ్డి, కరోనా ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# టవర్ కోసం భూమి కేటాయించాలి

## - ఆర్డీవోకి వినతి పత్రం అందజేసిన...బండేలా రామచంద్రారెడ్డి



**కల్వకుర్తి సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:-** కల్వకుర్తి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు కోసం ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ బీజేపీ నాయకుడు బండేలా రామచంద్రారెడ్డి కల్వకుర్తి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బండేలా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. వెంకటాపూర్ గ్రామ ప్రజలు చాలా కాలంగా మొబైల్ నెట్వర్క్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామంలో సరైన మొబైల్ సిగ్నల్స్ అందకపోవడంతో ఫోన్ కాల్స్, ఆన్లైన్ సేవలు, ఇతర కమ్యూనికేషన్ సౌకర్యాలకు అంతరాయం కలుగుతోందన్నారు. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో నెట్వర్క్ లేకపోవడం వల్ల వైద్య సేవలు, కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేయడంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.గ్రామంలో బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుకు అవసరమైన 7.12 గుంటల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, అందులో టవర్ నిర్మాణానికి సుమారు 200 చదరపు మీటర్ల స్థలాన్ని కేటాయించాలని ఆర్డీవోను కోరినట్లు తెలిపారు.వెంకటాపూర్లో బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేస్తే గ్రామ ప్రజలకు మెరుగైన మొబైల్ నెట్వర్క్, కమ్యూనికేషన్ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని రామచంద్రారెడ్డి అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి భూమి కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసి బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన- అనాధ పాఠశాల విద్యార్థులు, సమితి సభ్యులు



**వనస్థలిపురం మన వార్త మిర్రర్ ప్రతినిధి** వనస్థలిపురం అనాధ పాఠశాలలో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకొని అనాధ పాఠశాలలో విద్యార్థులకు ఉదయం అల్పాహార సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణ గోపాల్ సేవ సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రధాని మోదీ కి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించి దేశ సేవకు మరింత శక్తిని అందించాలని కోరుకున్నానని తెలిపారు

# మెట్టుగూడలో నూతన ఓటరు నమోదు ఫారం-6 పంపిణీ



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 17:** సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని మెట్టుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నూతన ఓటరు నమోదు ఫారం-6 పంపిణీ కార్యక్రమాన్ని సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులతో పాటు ఓటరు జాబితాలో పేరు నమోదు కాని అర్హులైన పౌరుల కోసం ఫారం-6లను పంపిణీ చేశారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక యువత, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఫారం-6లను స్వీకరించారు. ఫారం-6ను పూర్తి చేయడంతో పాటు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే విధానంపై అర్హులకు అవసరమైన సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు ఎల్లిజబెత్, రూత్ క్లారి, కస్తూరి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# ఆజాద్ యూత్ అసోసియేషన్ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు..



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 17** చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో బాపూజీ కాలనీలో ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 27 ఏళ్లుగా శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా ఉత్సవాలను వైభవంగా కొనసాగిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా చిన్నారుల చేతుల మీదుగా గణనాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. . గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ యూత్ అసోసియేషన్ సభ్యులు, చిన్నారుల తలిదండ్రులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 17** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకత, జవాబుదారీ తనంతో కూడిన పాలన అందించడమే ప్రజా పాలన ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు, ప్రజలు సాగించిన పోరాటాలు, చేసిన త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మోతే శోభన్ రెడ్డి, మోతే శ్రీలత శోభన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# 118 జీఓ పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బి ఆర్ ఎస్ సీనియర్ నేత మాధవరం నరసింహారావు



**ఎల్బీనగర్,17 సెప్టెంబర్ :** 118 జిఓ తో ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని కాలనీలలో 90 శాతం సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చిత్ర పటానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాధవరం నరసింహారావు పాలాభిషేకం చేశారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుల చొరవతో 2022లో 118 జీవో తీసుకొచ్చి ఈ ప్రాంత ప్రజల సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి 90 శాతం పూర్తి చేసినట్లు ఆయన గుర్తు చేశారు. 10 శాతం ఉన్న సాంకేతిక సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని అసెంబ్లీలో సీఎం గారు చేసిన ప్రకటన తో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి ఈ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన సమయంలో ప్రధాన సమస్యల పరిష్కారం చేస్తేనే తాను పార్టీలోకి వస్తానని చెప్పి వాటన్నిటిని పరిష్కారం చేయించిన వ్యక్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో పాటు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుల చిత్రపటాలకు మాధవరం నరసింహారావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరై పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ యువజన విభాగం నాయకులు గుర్రం శ్రీకాంత్ రెడ్డి, ఉజ్జిని హానిష్ రావు, ఆదిత్య రెడ్డి, ప్రకాష్ గౌడ్, రాఘవేందర్ రెడ్డి, మండలి శివ, మురళి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చరిత్రను వక్రీకరించడం సరికాదు..

**- ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలి**

**- బిజెపి నాయకులు నలువాల తిరుపతి, మర్రిపెల్లి సత్యమ్..**



**వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 17**నిజాం నిరంకుశ పాలనను ఎదురించి రజాకార్ల అణచివేత, హింసను ఎదుర్కొని పోరాడి నిజాం పాలన నుండి విముక్తి పొంది స్వేచ్ఛ వాయువులు పీల్చడానికి ప్రాణ త్యాగం చేసిన మహనీయులందరిని అవమానించి నిజాం గొప్ప రాజ నీతిజ్ఞుడు, పరిపాలన దక్షుడు, అద్భుత పాలన అందించాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు యావత్ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశాయని ముఖ్యమంత్రి వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్, జిల్లా కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్ చరిత్ర అంటే కేవలం నిజాం కట్టడాలు సంస్థల చరిత్ర మాత్రమే కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. నిజాం పాలనలో ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బతికారని అలాంటి పాలనను కీర్తించి కాంగ్రెస్ అంటే ముస్లింలు అని ముస్లింలు అంటే కాంగ్రెస్ పార్టీ అని మరోసారి రుజువు చేసుకున్నారని అన్నారు. రజాకార్ల వారసులైన మజ్లిస్ నేతలకు భయపడి ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేయడం తెలంగాణ ప్రజల దురదృష్టకరమని అన్నారు. మల్లికార్జున ఖర్గే కుటుంబాన్ని సజీవ దహనం చేసిన రజాకార్ల పరిపాలనను మెచ్చుకున్న రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ జాతీయ నాయకత్వం చర్య తీసుకోవాల్సిన సూచించారు...

# మృణ్మయ పూజ -- భక్తి, ప్రకృతి పరిరక్షణకు ప్రతీక



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 17**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వపాలిని సేవా సమితి మార్కండేయ మందిరం వారి ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం మృణ్మయ పూజా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితులు గణపవరపు మల్లికార్జున శర్మ మాట్లాడుతూ మృణ్మయ అంటే మట్టితో చేసినది, పూజ అంటే దైవాన్ని ఆరాధించడం. ఈ సంప్రదాయంలో ముందుగా మట్టితో శివలింగాన్ని తయారు చేసి ఉత్సవాలకు అంకురార్పణ చేస్తారు. అనంతరం అదే మట్టి సంప్రదాయబద్ధంగా అమ్మవారి విగ్రహ రూపాన్ని సంతరించుకుని దేవీ నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుడుతుంది. ఉత్సవాలు ముగిసిన అనంతరం నిమజ్జనం ద్వారా మట్టి తిరిగి ప్రకృతిలో కలుస్తుంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం సభ్యులు, విగ్రహ దాతలు బాలే శేఖర్, జయశ్రీ,బాలే నిఖిల్ కుమార్ పాల్గొన్నారు.

## ఏఐయూఈసీ సహాయ కోశాధికారిగా అక్బర్ బేగ్



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 17:** ఉస్మానియా విశ్వవిద్యాలయ సాంకేతిక సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ విశ్వవిద్యాలయ నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు అక్బర్ బేగ్ ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయీస్ కాన్ఫెడరేషన్స్ (ఏఐయూఈసీ) సహాయ కోశాధికారిగా ఎన్నిక య్యారు .విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న బోధనేతర, సాంకేతిక సిబ్బంది సమస్యలు, ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు సంబంధించిన అంశాలపై అక్బర్ బేగ్ వివిధ సంఘాల వేదికగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యం లో జాతీయ స్థాయి ఉద్యోగుల సంఘంలో కీలక బాధ్యతకు ఆయన ఎన్నిక కావడం పట్ల సహచర ఉద్యోగులు, సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు .విశ్వవిద్యాలయ ఉద్యోగుల సమస్యలను జాతీయ స్థాయిలో సమర్థవంతంగా ప్రస్తావించి, వారి సంక్షేమం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం...




**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 17**

చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య చేతుల మీదుగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ను ఎగరవేయడం జరిగింది. భారతదేశానికి స్వాతంత్రం 15 ఆగస్టు 1947 లో వస్తే తెలంగాణ హైదరాబాద్ సంస్థానానికి 17 సెప్టెంబర్ 1948లో అప్పటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో స్వాతంత్రం సిద్ధించింది నిజాం సంస్థానంలోని రజాకార్లు మన హిందువులను ఊచకోత కోసి అదేవిధంగా మహిళలను మానభంగాలు చేసి అతి కిరాతకంగా చంపడం జరిగింది. కేంద్ర హోం మంత్రి సర్దార్ పటేల్ చొరవ తీసుకొని పోలో ఆపరేషన్ చేపట్టి భారత ఆర్మీ తోటి నిజాం సంస్థానంపై తిరుగుబాటు చేస్తే నిజాం రాజు లొంగిపోయి తెలంగాణని భారత దేశంలో విలీనం చేయడం జరిగింది. అప్పుడు తెలంగాణకు నిజమైన స్వాతంత్రం వచ్చింది. అప్పటినుండి ఈ యొక్క విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదు గత ప్రభుత్వం బిఆర్ఎస్ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచనం నిర్వహిస్తామని చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కి ఇంతవరకు అధికారికంగా నిర్వహించలేదు. దానికి కేంద్ర హోం మంత్రి అభినవ సర్దార్ అమిత్ షా ఈ యొక్క తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా చేపట్టాలని ప్రతి సంవత్సరం తెలంగాణలో జాతీయ జెండా ఎగురవేసే విధంగా సంకల్పించినారు. అదేవిధంగా ఈరోజు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో ఉపరాష్ట్రపతి ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది .భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదినం పురస్కరించుకొని సేవా సంకల్పం కార్యక్రమంలో అమ్మానాన్న అనాధాశ్రమంలో కాసుల వెంకటేశం సరస్వతి దంపతులచే అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్,బిజెపి జిల్లా మాజీ కమిటీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య,మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు,కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య, రమణ గోని దీపిక, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,ఉడుగు వెంకటేశం గౌడ్,రిక్కల సుధాకర్ రెడ్డి, దిండు భాస్కర్, ఆలే చిరంజీవి,గోశిక పురుషోత్తం,నల్ల అంజయ్య, కడారి ఐలయ్య,అమృతం దశరథ, ఉప్పు ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు

# ( బి ఎం కె) కార్యాలయంలో నెలకొల్పిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సిఎండి బండారు మనుదీప్- సంతోష కుటుంబ సభ్యులు

## -గణనాథుడి లడ్డూరూ.1.16999 లక్షలకు సొంతం చేసుకున్న- కమటం నాగరాజు







**ఎల్ బి నగర్ మన వార్త మిర్రర్ ప్రతినిధి**

ఎల్ బి నగర్ భ్రమరాంబిక ప్రాపర్టీస్ (బి ఎం కె) ప్రధాన కార్యాలయంలో విగ్నేశ్వరుడి నిమజ్జన కార్యక్రమంలో సి ఎండి బండారు మనుదీప్ – సంతోష కుటుంబ సభ్యులతో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్, కమటం నాగరాజు, ప్రాపర్టీ అడ్వైజర్ గణేష్ సాగర్, సీనియర్ రియాల్టర్ కవిత, రంజిత్, సాయి, గోవర్ధన్, రవి శేఖర్, సోమేశ్వర్, అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

**గణనాథుడి లడ్డు రికార్డు ధర రూ.1.16999/- సొంతం చేసుకున్న కమటం నాగరాజు**

వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం ఉత్సాహంగా సాగింది. ఈ వేలంలో రూ.1.16999/- లడ్డూను వేలంలో దక్కించుకున్నారు కమటం నాగరాజు దీంతో మార్కెటింగ్ డైరెక్టర్స్,ఏజెంట్లు, భక్తుల సందడి నెలకొంది లడ్డు సొంతం చేసుకున్న కంఠం నాగరాజుకు అభినందనలు తెలిపారు మార్కెటింగ్ సిబ్బంది

**మట్టి గణపతిని పంచభూతాల ప్రకృతిలో నిమజ్జనం.!**

భ్రమరాంబిక ప్రాపర్టీస్ ఎం.బి.కె ప్రధాన కార్యాలయంలో నెలకొల్పిన విగ్నేశ్వరుని కార్యాలయం సమీపంలో చెట్ల మధ్యన పూలతో అలంకరించిన నీటి తొట్టిలో నిమజ్జనం చేయడం జరిగింది. ప్రకృతిలో నిమజ్జనం అనేది మన సనాతన సంప్రదాయంలో పంచభూతాలతో మానవుడికి దైవానికి ఉన్న అవినాబావ సంబంధాన్ని చాటే పవిత్రమైన కార్యం చేపట్టారు. మట్టితో చేసిన విగ్రహాలను పూజించి నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా ఆ విగ్రహం మళ్లీ ప్రకృతిలో భూమి, నీరు కలిసిపోతుందని ఇది సృష్టి ధర్మం అని అన్నారుఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సిబ్బంది పవన్ కుమార్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, భద్రారెడ్డి, కొమ్ము అశోక్, రామన్, మోహన్ చరణ్, యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు. విగ్నేశ్వరుని నిమజ్జనం,లడ్డూ వేలం విజయవంతంగా నిర్వహించడంతో మార్కెటింగ్ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు.. 1200 మందికి అన్నప్రసాద వితరణ



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 17** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో శ్రీ వెంకటేశ్వర విశ్వబ్రాహ్మణ మనుమయ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి సంఘం ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ భగవానుడి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, పూలతో అలంకరణ, వేద మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాయికల్ తహసీల్దార్ ఎస్. నాగార్జున హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ, సృష్టికి మూలకర్త, శిల్పకళ, వాస్తుకళ, సకల చేతివృత్తులకు ఆద్యుడు శ్రీ విశ్వకర్మ భగవానుడని కొనియాడారు. ప్రతి సంవత్సరం విశ్వబ్రాహ్మణులు ఐక్యతతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారని, భావితరాల యువత మన సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుతూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పూజా కార్యక్రమాల అనంతరం సంఘం ఆధ్వర్యంలో సుమారు 1200 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ సంఘ సభ్యులు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాన్ని అందించారు. శ్రీ విశ్వకర్మ భగవానుడి కృపతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మానాల వెంకటి, కొమరోజు వెంకట్రాములు, మానాల శ్రీహరి, పాలిక రవీందర్, పిప్పోజీ మహేందర్ బాబు, గట్టుపల్లి నరేష్ కుమార్, చింతల అజయ్ కుమార్, శ్రీగద్దె రాజు, గట్టుపల్లి రమేష్ కుమార్, ఇమ్మడి విజయ్ కుమార్, సంకోజి అశోక్, కుంబోజి కిషన్, గొల్లపల్లి వెంకటరమణ, కుంబోజి రవి, కొడిమ్యాల భాస్కర్, మచ్చ నారాయణ, మూటకాడి మోహన్ పాల్గొన్నారు.

## దివీస్ ల్యాబోరేటరీస్‌లో 'మహిళా భద్రత'పై అవగాహన సదస్సు



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది సెప్టెంబర్ 17**మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యమిస్తుందని, ఆపద సమయంలో భయాందోళనలకు గురి కాకుండా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని చౌటుప్పల్ సీఐ జి.మన్మథ కుమార్ అన్నారు. చౌటుప్పల్ మండలం గ్రామం అంకిరెడ్డిగూడెం లో ఉన్న దివీస్ ల్యాబోరేటరీస్ కంపెనీ ప్రాంగణంలో గురువారం రోజున మహిళా ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.?ఈ సందర్భంగా సీఐ జి.మన్మథ కుమార్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు అందుబాటులో ఉండే రక్షణ, సహాయ సేవలు, సాంకేతిక యాప్‌ల వినియోగంపై పూర్తి అవగాహన కల్పించారు. పనిప్రాంతాల్లో లేదా ప్రయాణాల్లో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెనుకాడకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది సెప్టెంబర్ 17** చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినో త్సవం సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మోదుగాల పావని రమేష్ గౌడ్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ తెలంగాణ విమోచన దినోత్సవానికి చారిత్రక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు.తెలంగాణ స్వేచ్ఛ కోసం పోరాడిన వీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క రిపై ఉందన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర నాయక్, కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పొలెపల్లి లక్ష్మి ముత్తయ్య,పల్లె లావణ్య సురేందర్ రెడ్డి,కొయ్యడ శేఖర్,ఆలె శ్రీలత చిరం జీవి,?బద్రి గాలయ్య,దేప రమ్య రాజు పాక చిరంజీవి,ఉడుగు జ్యోతి రమేష్,?బత్తుల జయమ్మ దాసు, చింతల ఉమామహేశ్వరి సాయిలు,బుడ్డ సురేష్ పిల్లలమర్రి మధుసూధన్ ?కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దిన వేడుకలు



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ , సెప్టెంబర్ 17:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని శాంతినగర్ రామాలయం టెంపుల్ గల్లీలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ నంబర్లు 117, 116 అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో బూత్ నంబర్ 117 అధ్యక్షురాలు బంగారి అనిత, తునుకోజు శ్రీనివాస చారి, రాజు జైన్, లాలాపేట్ డివిజన్ అధ్యక్షుడు ఉపేందర్ యాదవ్, బిక్షపతి యాదవ్, రుద్రారం రాజు చారి, ఎస్ఎస్ మోడల్ స్కూల్ బ్రహ్మాచారి, నర్సింగ్, నేతికర్ మహేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలం గాణ విమోచన దినో త్సవం ప్రాధాన్యతను గుర్తుచేసుకుంటూ జాతీయ పతాకానికి గౌరవ వం దనం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిం చిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రాయికల్ మండలంలో గిరిజన తండాలలో కె.సి.ఆర్ కి పాలాభిశేకం



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 17** గత బి.ఆర్.యస్ ప్రభుత్వంలో అప్పటి తెలంగాణా తొలి ముఖ్యమంత్రి గౌ. శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కే.సీ.ఆర్) ఆధ్వర్యంలో గిరిజనులకు ఎస్.టి రిజర్వేషన్ 6% నుండి 10% కి పెంచడంతో పాటు తండాలను గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేయడం లాంటి గుర్తు చేసుకుంటూ గత బి.ఆర్.యస్ ప్రభుత్వంలోనే గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేసరని గిరిజన నాయకులు అన్నారు. మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు మంచి రోజులు రావాలన్న, అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలనా కెసిఆర్ తోనే సాధ్యమన్నారు. రాయికల్ మండలంలోని గిరిజన గ్రామాలైన బషీర్ తండా, కట్కాపూర్, ఇటిక్యాల, కైరి గూడెం, చిలుక గూడెం(బోర్నపల్లి), దావన్ పల్లి, మంగ్త్య నాయక్ తండా, ఆల్య నాయక్ తండా, వస్తాపూర్, రాజనగర్, తండాలలో కే.సి.ఆర్ చిత్ర పటానికి పాలాభిశేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు, బి.ఆర్. యస్ శ్రేణులు పాల్గొన్నారు...

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని

### - మారేడ్‌పల్లి తహసీల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 17:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ తార్నాక బీజేపీ అధ్యక్షుడు కరుణాకర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మారేడ్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి, దాని ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేలా కార్యక్రమాలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సెప్టెం బర్ 17కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. విమోచన దినోత్సవాన్ని అధికా కంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ చరిత్ర, పోరాటాలు, త్యా గాలను ప్రజలకు మరింతగా తెలియజేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు అందజేసిన వినతిపత్రంలో కోరారు.కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బండ శివారెడ్డి, కరుణాకర్, వీరన్న, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు..

### గణనాథుడికి విద్యార్థులు ప్రత్యేక నైవేద్యాలు..






**బోడుప్పల్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 17:** శ్రీ చైతన్య టెక్నో స్కూల్ చెంగిచెర్ల శాఖలో గురువారం వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. యూకేజీ, 5, 7వ తరగతుల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఇళ్లలో తయారు చేసిన వివిధ రకాల నైవేద్యాలను పాఠశాలలో కొలువుదీరిన విఘ్నేశ్వరుడికి సమర్పించారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ప్రసాదాలను అందరికీ పంపిణీ చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ప్రసాదం పంపిణీ చేశారు. పాఠశాల చైర్మన్ బుచ్చి రెడ్డి, డైరెక్టర్ సాయిరాం రెడ్డి, ప్రిన్సిపాల్ కేథరిన్ రెడ్డి మార్గదర్శకత్వంలో కార్యక్రమం జరిగింది. ఉపాధ్యాయులు భవాని, పి.సంధ్య, స్టెఫీ, అఫ్రీన్, గాయత్రి, దివ్య, అమిత, శ్రావ్య, నందిని, అలియా పర్వీన్, అబ్దుల్ అఫీజ్, ఉమాదేవి, తహెరా సుల్తానా, నాగమణి, కె.స్వాతి, దామోదర్ హిందీ, మనీషా కంప్యూటర్, అపర్ణ జీకే, అనిత ఫ్రంట్ ఆఫీస్, నవ్య టీచర్, ఫణి కరాటే తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమం...



**మాదాపూర్ వార్త మిర్రర్ :** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుట్టల బేగంపేటలోని (మోహన్ ) జై భవాని టిఫిన్ సెంటర్ ఆధ్వర్యంలో మంగ ళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా నవరాత్రుల సంద ర్భంగా అన్న దానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, భక్తుల సహకారంతో ఈ కార్యక్రమా న్ని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ టీ పి సీ సీ జనరల్ సెక్రెటరీ వి జగ దీశ్వర్ గౌడ్ , వివేక్ గౌడ్, యూసుఫ్ గూడా నుంచి చిన్న శ్రీశైలం యాదవ్ , పోలీస్ అధికారులు, తది తరులు పాల్గొని తీర్థ ప్రసాద స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.